నేటి దినపత్రిక
# సూర్య
www. suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం
15 ఆగస్టు 2025 పేజీలు : 08






- కోవూరులో కొలువుల జాతర గ్రాండ్ సక్సెస్
- కోవూరు నియోజకవర్గ పరిధిలోని 110 మంది ఎంపిక
- యువతకు ఉపాధి కల్పిస్తామన్న చంద్రబాబు, లోకేష్ హామీలో భాగంగానే జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం
- నిరాశ నిస్పృహలు వీడి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# యువతే దేశాభివృద్ధికి పునాది

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామీణ యువత ఉపాధి కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని వైకెకె ఆర్ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హాజరై ప్రారంభించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో వందలాదిగా యువతీ యువకులు హాజరయ్యారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొన్న ఐటీ, ఫార్మా, మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధులు 110 మంది ఎంపిక చేసుకున్నారు. జాబ్స్‌కు ఎంపికైన వారికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. యువత తమ ప్రతిభను పారిశ్రామిక సంస్థలకు పరిచయం చేసుకునేందుకు జాబ్‌మేళాలు దోహదపడతాయన్నారు. జాబ్‌మేళాలో పాల్గొనడం ద్వారా కేవలం ఉద్యోగం మాత్రమే కాకుండా ఇంటర్న్‌షిప్‌లు, శిక్షణ, కెరీర్ గైడెన్స్‌లాంటి అదనపు అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ఇంటర్వ్యూ సందర్భంగా కంపెనీల ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు నేర్పు ఓర్పులతో సమాధానాలు చెప్పాలని ఆమె యువతకు సూచించారు. ఆశించిన

-మిగతా 2లో

## స్వాతంత్ర్య దినోత్సవ కవాతు
# రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ



జిల్లా పోలీస్ కవాతు మైదానంలో శుక్రవారం జరగనున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ కవాతు వేడుకలకు ముందస్తుగా రిహార్సల్స్ కార్యక్రమం గురువారం నిర్వహించారు.

వివరాలు 2లో







## వెంకన్న సన్నిధిలో
# వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ప్రశాంతి రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున శ్రీ వారిని దర్శించుకున్నవారు.. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీసులు అందుకున్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి







## జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సాగునీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సాగునీటి సలహా మండళ్ల సభ్యులు సమష్టిగా పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి సీఎం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లాలోని సాగునీటి సలహామండలి సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థ సమర్థ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సాగునీటి సలహామండలి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు, చెక్‌డ్యామ్‌లు, చెరువుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతు పనులను ముందుగానే గుర్తించి పూర్తిచేయాలన్నారు. జలాశయాల వద్ద మెయింటెనెన్స్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. సాగునీటి సలహామండలి సభ్యులందరూ సాగునీటి నిర్వహణలో కీలకంగా పనిచేయాలని, రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి చివరి పంట వరకు సాగునీటిని అందించడం, భవిష్యత్‌లో సాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా భూగర్భ జలాలను పెంచడంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. వీసీలో డీఆర్‌వో హుస్సేన్ సాహెబ్, సోమశిల, పెన్నా, కనుపూరు ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు వేలూరు కేశవచౌదరి, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, చిన మస్తానయ్య, ఇరిగేషన్, సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్‌ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, పలువురు ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు కమిటీల వైస్‌చైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ సభ్యులు పాల్గొన్నారు.

## యువతే దేశాభివృద్ధికి పునాది




(మొదటి పేజీ తరువాయి)

జాబ్ రాకపోయినంత మాత్రాన నిరాశ పడొద్దన్నారు. చదువుకొని నిరుద్యోగులుగా ఉండడం కన్నా.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీ, పరిశ్రమలు, సేవా రంగాలలో యువతకు ఎన్నో కొత్త అవకాశాలు వస్తున్నాయని, ఏ రంగంలోనైనా విజయం అనేది ఒక్క రోజులో సాధించేది కాదన్నారు. యువతలోని సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలు కల్పించాలని ఎంప్లాయ్స్ రిక్రూట్మెంట్ కోసం విచ్చేసిన కంపెనీల ప్రతినిధులకు సూచించారు. యువత యెక్క ప్రతిభను మెరుగు పరుచుకొని వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. జాబ్‌మేళాలో పాల్గొన్న యువతీ యువకులు ఉద్యోగ అవకాశం అనే తమ కలలను సాకారం చేసుకోవాలని ఆశీర్వచనాలు అందజేశారు. ఈ మేళాలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారి అబ్దుల్ ఖయ్యుమ్, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మాతో వ్యాపారం చేయకపోతే..

# ట్యాంకర్లను తిరగనివ్వం

**ఆయిల్ యజమానులను పెంచలరెడ్డి బెదిరింపు**
**ఓం శ్రీధర్ ట్రేడర్స్ యజమాని యోగానంద్ వెల్లడి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తాము శ్రీకాళహస్తిలో 2010 సంవత్సరం నుంచి కృష్ణపట్నం పోర్ట్ నుండి పామాయిల్ హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్నామని, అయితే ఈ మధ్య కాలంలో ఎడుబుల్ ఆయిల్ అసోసియేషన్ నాయకుడు అని చెప్పుకుంటున్న సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి తమతో కలిసి వ్యాపారం చేయకపోతే ట్యాంకర్లను తిరగనివ్వమని శ్రీకాళహస్తి ఆయిల్ యజమానులను బెదిరిస్తున్నారని ఓం శ్రీధర్ ట్రేడర్స్ యజమాని యోగానంద్ ఆరోపించారు. గురువారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్ట్ నుండి ఇటీవల కాలంలో యూనియన్ ప్రెసిడెంట్ అని చెప్పుకుంటూ పెంచలరెడ్డి అనే వ్యక్తి మాకు ఫోన్ చేసి, మాతో వ్యాపారం చేయకపోతే.. మీ టాంకర్‌ను క్రిష్ణపట్నం పోర్ట్‌లో తిరగనివ్వమని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. వ్యాపారులు ఆయన మాట వినకపోతే విజిలెన్స్ వాళ్లను పంపడం.. పలు రకాలైన వేధింపులకు గురి చేసి వ్యాపారులను ఇబ్బంది పెట్టడం ఆనవాయితీగా మారిపోయింది. వ్యాపారులను ఎందుకు ఇలా బెదిరిస్తున్నారని అడిగితే, కృష్ణపట్నం పోర్ట్ నాదే, ఇక్కడ నేను చెప్పిందే శాసనం అంటున్నారు. ఆయిల్ వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు తన అనుమతితోనే కృష్ణపట్నం పోర్ట్ పామాయిల్ కొనాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. దీని వల్ల వ్యాపారస్తులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తికమకపడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపారస్థులందరూ, తెలంగాణాకు వెళ్ళి అక్కడ రిఫనరీలో వ్యాపారం చేస్తున్నామని, పెంచలరెడ్డి బెదిరింపుల వల్ల తెలంగాణాకు పోవలసివచ్చిందన్నారు. ఆయన బెదిరింపులు ఇలాగే కొనసాగితే కృష్ణపట్నంలో ఉన్న రిఫినరీలు అన్ని మూతపడతాయన్నారు. ఒక రోజుకు 250 నుండి 350 వరకు ఆయిల్ టాంకర్‌లు లోడ్ అవుతున్నాయని, ఆయన బెదిరింపులకు భయపడి ఒక కంపెనీకి 5 ట్యాంకర్స్ లెక్కన లోడ్ అవుతున్నాయన్నారు. యూనియన్ లీడర్ అనే చెప్పుకుని పెంచలరెడ్డి వైసీపీ నాదే, టీడీపీ పార్టీ నాదే అని అంటున్నాడని చెబుతున్నారు. తాము ఎవరికి చెప్పినా తనకు భయం లేదని అంటున్నాడు. కృష్ణపట్నం పోర్ట్ దగ్గర ఆయన అనుచరులు ట్యాంకర్ డ్రైవర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వ్యాపారస్తులకు జరుగుతున్న అన్యాయంపై నెల్లూరు జిల్లా ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు.





# స్వాతంత్ర్య దినోత్సవ కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పోలీస్ కవాతు మైదానంలో శుక్రవారం జరగనున్న 79 వ స్వాతంత్ర దినోత్సవ కవాతు వేడుకలకు ముందస్తుగా రిహార్సల్స్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెండా వందనంకు విచ్చేయు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్థులు మరియు ప్రజలకు సరైన సదుపాయాలు, బందోబస్తు, భద్రతలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరిని డిఎఫ్ఎండి ద్వారా తనిఖీ చేసి పంపాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతాపరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ కవాతుని స్వయంగా పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ ఫ్రీరిహార్సల్స్ వేడుకల మొదలు చివరి వరకు జరుగు కార్యక్రమలనీ అంశాలను ఆయన పరిశీలించి.. పెరేడ్ బాగుందని, ఇదే స్ఫూర్తితో శుక్రవారం కూడా రెట్టింపు ఉత్సాహంతో పెరేడ్ నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అంతేకాకుండా తదుపరి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు జిల్లా ఎస్పీ తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, ఏఆర్ డిఎస్‌పి చంద్రమోహన్, ఎస్బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ఐ ఎంటి హరిబాబు, ఆర్ఐ హెచ్‌జి పాల్ రాజు, ఎస్బి-1 సీఐ వెంకటేశ్వర రావు, ఆర్ఎస్ఏలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం లోని 8 మండలాలకు సంబంధించిన 33 మంది బాధిత కుటుంబాలకు సుమారు 51 లక్ష 78వేల 655 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని మండల నాయకులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో బాధితులకు పంపిణీ చేశారు. గురువారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వింజమూరు మండలం శంకవరం గ్రామానికి చెందిన అలపాటి శ్రీలతకి సీఎం సహాయ నిధి నుండి 12 లక్షల 82, వేల120 రూపాయలు మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, మండల పార్టీ నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు భూమిరెడ్డి నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అందని వైద్యానికి బాధితులు, కార్పొరేట్ వైద్యశాలలలో వైద్యం అందించుకొని, అత్యధికంగా ఖర్చు చేసుకొని, చిన్న భిన్నం అవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు, సీఎం సహాయనిధి వారి కుటుంబాలకు భరోసాను కల్పిస్తుందని తెలిపారు. మునుపెన్నడు లేని విధంగా పార్టీ కార్యాల యంలో సీఎం సహాయ నిధి కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల ఆదరభిమానాలను సూరగుంటుం దని తెలిపారు. కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. జగన్ ఇలాకాలో తెలుగుదేశం పార్టీ పాగా వేసిందన్నారు. ఉదయగిరి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, దుత్తలూరు మండల కన్వీనర్, వెంకటరత్నం, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, యారవ కిష్టయ్య నాయుడు, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసుల యాదవ్, చేబ్రోలు వసంతరావు, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, శనివరపు నాగిరెడ్డి ఉదయగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం కార్యదర్శి, కటకం ప్రసన్నకుమార్ భూమిరెడ్డి నరసింపశేరెడ్డి, వెంకటరెడ్డి బాధిత కుటుంబాలు బాధితులు ఇతర నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ప్రజలు, రైతుల పొట్ట కొట్టడమే ప్రభుత్వ లక్ష్యం

## 18న చలో కరేడును విజయవంతం చేయాలని పిలుపు : సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కటారి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలు, రైతుల పొట్టకొట్టడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కటారి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం దారుణమన్నారు. జిల్లాలోని కరేడులో ఇండోసోల్ కంపెనీకి 8వేల ఎకరాల భూమిని సేకరించేందుకు యత్నించడం సిగ చేటన్నారు. ఏడాదికి మూడు కార్ల వరి పండించడంతోపాటు పండ్లతోటల సాగులో దేశానికి ఆదర్శంగా ఉందన్నారు. తమ భూములు ఇవ్వమని ఒకటిన్నర మాసంగా ప్రజలు పోరాడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. లింగసముద్రం మాలకొండస్వామి ఆలయం చుట్టూరా ఉన్న నాలుగు గ్రామ పరిసర ప్రాంత భూముల్లో 19 చదరపు కిలోమీటర్ల మేర ఇనుప ఖనిజం ఉందన్నారు. గత ప్రభుత్వం వాటిని తవ్వుకునేందుకు జిందాల్ కంపెనీకి అనుమతులు ఇస్తూ జీవో జారీ చేయగా ప్రస్తుత ప్రభుత్వం దానిని అమలు చేస్తుం న్నారు. వరికుంటపాడు పంచాయతీ జంగురెడ్డిపల్లి మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ప్రజలు, రైతులు, రైతు కూలీల పొట్ట కొట్టేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తున్నట్లుందన్నారు. దుర్మార్గపు ఆలోచనలతో పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై ప్రతిఒక్కరు వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరేడులో భూ సేకరణను నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని రైతు సంఘాలతో కలిసి ఈనెల 18న చలో కరేడు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్య, పరుద్దీన్ బాషా, కామాక్షమ్మ, పందిళ్ల వెంకటేశ్వర్లు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌పల్లి పార్కును బాగుచేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్.ఆర్.పల్లిలో ఉన్న ఎస్ఎంకె పార్కును బాగుచేయాలని సిపిఎం నాయకులు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ సి.గంగాప్రసాద్ లకు వినతిపత్రాలు అందజేశారు. అనాదిగా ఈ పార్కులో చిన్నారులు, యువత ఆటలాడు కుంటుండేవారని, వయోవృద్ధులు వాకింగ్ చేస్తుండేవారని వారు పేర్కొన్నారు. కొంత కాలంగా ఈ పార్కు ముళ్ళచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉందని వారు వివరించారు. ఆర్డీవో, తహశిల్దారు, ఎంఏవో కార్యాలయాలు, ఉన్నత,ప్రాధమిక పాఠశాల, కోర్టు, పోలీస్‌స్టేషన్, సిఐ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరి తదితర కార్యాలయాల మధ్య ఉన్న ఈపార్కు కంపచెట్లతో నిండుకొని నిరుపయోగంగా ఉండడం బాధాకరంగా ఉందని, వెంటనే బాగుచేయాలని, అలా చేయకుండా ప్రజాం దోళనకు దిగుతామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ సిపిఎం అధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సందాని, రైతుసంఘ అధ్యక్షుడు పి.కృష్ణమోహన్,పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచించింది

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నాలుగు దశాబ్దాలుగా ఓటంటే ఏంటో.. ఎలా వేయాలో తెలియదు.. సీరా, పోలింగ్ కేంద్రాలు.. ఓటు ద్వారా ప్రజాప్రతినిధిని ఎన్నుకొంటారా. వంటి వాటిపై అక్కడి ప్రజలకు ఆసలే అవగాహనే లేదు.. అలాంటి పులివెందుల నియోజకవర్గంలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయం సాదించడంతో గురువారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో టీడీపీ నాయకులు బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయదిన విలేఖరులతో మాట్లాడుతూ.. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి ధరావత్తు కూడా దక్కలేదన్నారు. జగన్ ఆరాచకాలకు అక్కడి ప్రజలు విసిగివేజారిపోయి స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటు ద్వారా బుద్ధి చెప్పారన్నారు. పులివెందుల అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరిగినా జగన్కు ఓటమి తప్పదన్నారు. వైసీపీ దౌర్జన్యాలు, దాడులతో దశాబ్దాల తరబడి ఓటెయ్యని ప్రజలు జరిగిన ఎన్నికల్లో స్వచ్ఛందంగా ఆరుయబటకు తరలివచ్చి ఓట్లేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదేనన్నారు. రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా టీడీపీ అభ్యర్థుల విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీకన్వీనర్ బయ్యన్న, బొజ్జ నరసింహులు, రియాజ్, సందని, నల్లిపొగు రాజ, నల్లిపొగు నరసింహ, గడ్డం వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం పూర్ పీపుల్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు మెడికవర్ వైద్యశాల ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వై.సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అక్కడ హాజరైన విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వైద్యంపై అవగాహన కల్పిస్తూ వెరికోస్ వీన్స్ అనగా కాలంలోని శిరలు ఉబ్బి మెలి తిరిగి చర్మం పై నుండి స్పష్టంగా కనిపించడం ఇవి సాధారణంగా నొప్పి లేకుండా ఉంటాయి కానీ కొన్నిసార్లు నొప్పి అసౌకర్యం లేదా దురద వంటి లక్షణాలు కల్పించడం వచ్చునని ఇవి కాళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి, కానీ శరీరంలో ఇతర భాగాల్లో కూడా రావచ్చునని ఆయన తెలిపారు. అలాగే షుగర్ పై అవగాహన కల్పిస్తూ తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహం, బరువు తగ్గడం, అధిక అలసట, దృష్టి మసకబారడం, గాయాలు నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకోవడం మరియు తరచూ ఇన్ఫెక్షన్ రావడం వంటి లక్షణాలు కలిగి ఉంటే వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు. అనంతరం చేవూరు చిన్న మాట్లాడుతూ, చిన్న వయసులోనే ధూమపానం అలవాటు చేసుకోవడం వల్ల షుగర్ వ్యాధి బారిన పడాల్సి నా పరిస్థితి మరియు క్యాన్సర్ కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. షుగర్ వ్యాధి పట్ల ప్రభుత్వం ఉండాలని సమాజంలో షుగర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుందని షుగర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఉచితంగా షుగర్, బీపీ, ఈసీజీ, పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వరరావు, ఎం. రవికాంత్ మెడికల్ వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్, పి ఆర్ ఓ, విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి

# పన్నులను విధిగా వసూలు చేయండి

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రహంతు జానీ, శేషగిరిరావులు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం, హౌసింగ్, టిడ్ కో అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను పరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నులు నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు. సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, వాటిని క్రమబద్ధీకరించి, పన్ను పరిధిలోకి తీసుకువచ్చి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొండి బకాయి దారులకు కోర్టుల ద్వారా సమన్లు జారీ చేసి నేషనల్ లోక్ అదాలత్ ద్వారా అపరాధ రుసుములు వసూలు చేసేలా ఛార్జ్‌షీట్లు దాఖలకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. పన్నుల వసూళ్ల ప్రక్రియతోపాటు సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ, మరమ్మతు అవసరమైన పైపులైన్ల వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలోని విద్యుత్ వీధిదీపాలను జియో ట్యాగింగ్ నిర్వహించి, క్రమం తప్పకుండా వెలిగేలా సచివా లయ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంజ నీరింగ్ విభాగం డిఈఈలు ముజాహిద్దీన్, ప్రసాద్, సుధేష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తరంగ్‌పై ర్యాలీ, అవగాహన సదస్సు




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం, వేదాయపాలెంలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ నందు హర్ ఘర్ తిరంగ్‌పై ర్యాలీ, అవగాహన సదస్సు జరిగింది. ర్యాలీని జిజిహెచ్ సివిల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బద్దెపూడి సురేంద్ర జండాఊపి ప్రారంభించి మాట్లాడుతూ.. 2022 నుండి హర్ ఘర్ తిరంగ అనేది స్వాతంత్ర్య వారోత్స వాలలో ఒక వార్షిక లక్షణమని, ఈ చొరవ భారతదేశ జాతీయ జెండాతో వ్యక్తిగత బంధాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ర్యాలీ చైతన్యపురి, మినీ బైపాస్ రోడ్డు, వేదాయపాలెం సెంటర్ వరకు సాగినది. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో క్షేత్ర ప్రచార సహాయకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వం, నెల్లూరు. పిట్ల హరికృష్ణ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని రగిలించడానికి, మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్కువ అవగాహనను పెంపొందిం చడానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మీ మీ ఇళ్లల్లో జాతీయ జెండా ఎగరవేసి సెల్ఫీ దిగి https://harghartirang.com వెబ్ సైట్‌లో మీ సెల్ఫీ ఫోటోని అప్లోడ్ చేసి హర్ ఘర్ తిరంగ్ సర్టిఫికేటు ప్రజలందరూ పొందాలని కోరారు. పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగ అనేది భారతదేశ జెండాను ఇంటింటికీ చేర్చే ఒక కార్యక్రమం అని, అందరూ ఇళ్లల్లో జాతీయ జెండా వేగరవేసి మీ త్రివర్ణ పతాకం మీద మీకు ఉన్న గౌరవాన్ని తెలపాలని కోరారు. రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్ మాట్లాడుతూ.. భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మన సమిష్టి కృషి అని, గర్వం, ఐక్యతకు లోతైన ప్రాతినిధ్యం వహిస్తుందని తెలిపారు. అనంతరం నర్సింగ్ స్టూడెంట్స్ కి జాతీయ పతాకం మీద వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి. హెచ్.పి ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, సుస్మిత నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ పామూరు మల్లికార్జున, షేక్ మహబూబ్ బషీర్, ట్యూటర్స్ శిల్ప, సుప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం.. డెమోగా ర్యాలీ




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పాత ఊరులో ఉన్న పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్సిసి విద్యార్థులు కావలి పురవీధుల్లో బోలో భారత్ మాతాకీ జై, జవాన్, జై కిసాన్ స్వాతంత్ర సమరయోధులారా జోహార్ అంటూ పలు నినాదాలతో భారీ ర్యాలీని డెమోగా నిర్వహించారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముందుగా ఎన్సిసి విద్యార్థులు ఈ ర్యాలీని పురవీధుల్లో నిర్వహించడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం ర్యాలీ ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ ర్యాలీ నిర్వహించినందుకు వలన పట్టణ ప్రజల్లో దేశం పట్ల అవగాహన చైతన్యం, దేశభక్తి పెంపొందుతాయని తెలిపారు. అంతేకాకుండా ప్రజల్లో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రజల్లో దేశభక్తి అనేది ఇంకా పెంపొందుతుందని తెలిపారు. ఎన్సిసి అధికారి మస్తాన్ వల్లి మాట్లాడుతూ.. దేశ ప్రజలలో జాతీయ భావాలను మరింత పెంపొందించుటకు, భద్రత, బలగాల సౌర్యాన్ని, దేశ ప్రజలకు తెలియజేయుటకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం కూడా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయాలత, శ్రీదేవి, లక్ష్మీ, పావన, రోహిణి, ఎన్‌సీసీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక స్త్రీశక్తి భవనంలో దుత్తలూరు సీడ్స్ స్వచ్ఛంద సంస్థ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వితరణ చేసిన యూనిఫాం దుస్తులను గురువారం ఎంపీడీవో అప్పాజీ, డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాలు పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలివిడతగా మేజర్ పంచాయతీ అయిన ఉదయగిరి పారిశుధ్య కార్మికులకు ఈ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. త్వరలో మండలంలోని అన్ని పంచాయతీలకు దుస్తులు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ సంస్థ ప్రతి నిధి సతీష్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ విభజన గాయాల స్మృతి దినోత్సవ కార్యక్రమం




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వాతంత్రం కోసం బలిదానం చేసిన అమరవీరులను స్మరించుకునే కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నేతలు కందిగట్ల రాజేశ్వరి మిదతల రమేష్‌లు నెల్లూరు మూలపేటలో నిర్వహించారు. నెల్లూరు మూలపేటలో స్వాతంత్రం ప్రకటన చేసే ముందు రోజు భారతదేశాన్ని రెండుగా విభజించారు. ఆ విభజన స్వాతంత్ర గాయాల బాధలను భారతీయులు నేటికీ అనుభవిస్తున్నారు. ఆ విభజన ప్రభావమే నేటి పాకిస్తాన్ ఉగ్రవాదానికి మూలాలు అయింది. 1857లో మొదలైన భారత స్వాతంత్ర సంగ్రామ పోరాటం 90 సంవత్సరాల పాటు జరిగింది. వందే మాతరం అంటే కొరడా దెబ్బలు.. జైలు జీవితాలు.. చిన్న వయసులో ఉరికంబాలు.. బ్రిటిష్ కాల్పులలో మరణాలు. మన పూర్వీకులు అనుభవించారు. మూడు లక్షల 50వేల మంది ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన స్వాతంత్రం ను తిరిగి మనమే కాపాడుకోవాల్సి వస్తుంది. 1947లో ఇద్దరు ముగ్గురు బోసి నవ్వుతో చేసిన నిర్ణయం మూలంగా స్వాతంత్ర ఫలాలు దేశ ప్రజలు సుఖంగా అనుభవించలేక పోతున్నారు. నేటి యువతరానికి స్వాతంత్ర దినోత్సవం అంటే జాతీయ పతాకం ఎగురవేసి మిఠాయిలు తినే రోజుగా గుర్తుగా మిగిలి పోవడం బాధ కలిగిస్తుంది. ఈ దేశానికి సిద్ధించిన స్వాతంత్రం లక్షల మంది ప్రధాన త్యాగాలు వలన వచ్చిందని నేటి యువతరం గుర్తించాలి. స్వాతంత్ర ప్రకటన సమయంలో దేశవిభజన కోసం. మారణ హోమం జరిగిన విషయాన్ని. పాకిస్తాన్ నుండి హిందువులను తరిమి వేసిన విషయాన్ని పాఠ్యపుస్తకాల ద్వారా విద్యార్థులకు తెలియకుండా ఆనాటి ప్రభుత్వాలు చేశాయి. రక్త తర్పణాలతో వచ్చిన స్వాతంత్రం నేటి సమాజానికి బోసి నవ్వులతో వచ్చిందని పడుతున్నారు. దేశ చరిత్రలోనే ఆగస్టు 14 భయానక రోజుగా మిగిలిపోయింది. దేశంకోసం ప్రాణాలు బలిదానం చేసిన వారిని స్మరించు కోవడం కోసం విభజన గాయాల స్మృతి దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిత్తాపూర్ పద్మావతి, మనో శ్రావ్య, వీర రాఘవులు. నాగేంద్ర సింగ్. కందుకూరు శివకుమార్, చంద్రశేఖర్, విజయశ్రీ, శిరీష, టి.శ్రీనివాసులు, మారం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాతో వ్యాపారం చేయకపోతే ట్యాంకర్లను తిరగనివ్వం

- ఆయిల్ యజమానులను పెంచలరెడ్డి బెదిరింపు
- ఓం శ్రీధర్ ట్రేడర్స్ యజమాని యోగానంద్ వెల్లడి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : తాము శ్రీకాళహస్తిలో 2010 సంవత్సరము నుండి కృష్ణపట్నం పోర్ట్ నుండీ పామాయిల్ హెూల్ సేల్ వ్యాపారం చేస్తున్నామని, అయితే ఈ మధ్యకాలంలో ఎడుబుల్ ఆయిల్ అసోసియేషన్ నాయకుడుని చెప్పుకుంటున్నా సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి తమతో కలిసి వ్యాపారం చేయకపోతే ట్యాంకర్లను తిరగనివ్వమని శ్రీకాళహస్తి ఆయిల్ యజమానులను బెదిరిస్తున్నారని ఓం శ్రీధర్ ట్రేడర్స్ యజమాని యోగానంద్ ఆరోపించారు. గురువారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్ట్ నుండి ఇటీవల కాలంలో యూనియన్ ప్రెసిడెంట్ అని చెప్పుకుంటూ పెంచలరెడ్డి అనే వ్యక్తి మాకు ఫోన్ చేసి, మాతో వ్యాపారం చేయకపోతే, మీ టాంకర్‌ను క్రిష్ణపట్నం పోర్ట్‌లో తిరగనివ్వమని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. వ్యాపారులు ఆయన మాట వినకపోతే విజిలెన్స్ వాళ్లను పంపడం పలు రకాలైన వేధింపులకు గురిచేసి వ్యాపార ఇబ్బంది పెట్టడం ఆనవాయితీగా మారిపోయింది. వ్యాపారులను ఎందుకు ఇలా బెదిరిస్తున్నారని అడిగితే, కృష్ణపట్నం పోర్ట్ నాదే ఇక్కడ నేను చెప్పిందే శాశనం అంటున్నారు. ఆయిల్ వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు తన అనుమతి అనుమతి తోనే కృష్ణపట్నం పోర్ట్ పామాయిల్ కొనాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. దీనివల్ల వ్యాపారస్తులు ఎవరికి చెప్పు కోవాలో తెలియక తికమక పడుతున్నారని పేర్కొన్నారు. వ్యాపారస్థులు అందరూ, తెలంగాణాకు వెళ్ళి అక్కడ రిఫనరీ లో వ్యాపారం చేస్తున్నామని పెంచలరెడ్డి బెదిరింపుల వల్ల తెలంగాణాకు పోవలసి వచ్చింద న్నారు. ఆయన బెదిరింపులు ఇలాగే కొనసాగితే కృష్ణపట్నంలో ఉన్న రిఫినరీలు అన్ని మూతపడతాయన్నారు. ఒక రోజుకు 250 నుండి 350 వరకు ఆయిల్ టాంకర్‌లు లోడ్ అవుతున్నాయని ఆయన బెదిరింపులకు భయపఢీ ఒక కంపెనీకి 5 ట్యాంకర్స్ లెక్కన లోడ్ అవుతున్నాయన్నారు. యూనియన్ లీడర్ అనే చెప్పుకుని పెంచలరెడ్డి వైసీపీ నాదే, టీడీపీ పార్టీ నాదే అని అంటున్నాడని చెబుతున్నారు. తాము ఎవరికి చెప్పినా తనకు భయం లేదని అంటున్నాడు. కృష్ణపట్నం పోర్ట్ దగ్గర ఆయన అనుచరులు ట్యాంకర్ డ్రైవర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. వ్యాపారస్తులకు జరుగుతున్న అన్యాయంపై నెల్లూరు జిల్లా ఎస్పీ, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు.

శాశ్వత పరిష్కారం దిశగా..

# రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ సీసీ రోడ్డు పనులు




- 45 రోజులపాటు రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ మూసివేత
- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని, 19వ డివిజన్‌లో రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ నందు 59 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నగర కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ప్రజలు, వాహనదారుల కోరిక మేరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక చొరవతో రామలింగాపురం అండర్ బ్రిడ్జి నందు అద్వానంగా ఉన్న రోడ్డును పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారంగా 59లక్షల రూపాయలతో సి.సి.రోడ్డు పనులను ప్రారంభించడం చాలా సంతోషం అనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే 19వ డివిజన్‌లో 5.34 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం అనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత, రాష్ట్రమంత్రి నారా లోకేష్, రాష్ట్రమంత్రి పొంగూరు నారాయణకి నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, క్లస్టర్ ఇంచార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఖాదర్ భాష, స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియ, 19వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బొప్పూరు ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్ రమేష్, జానా శివయ్య, గోపాలయ్య, కాయల మధు, కోరెం వెంకటేశ్వర్లు, గురుస్వామి రమేష్, కోరెం ప్రవీణ్, కరుణాకర్, రమేష్, మల్లి, సుధీర్, సునీల్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దర్గా వద్ద డిజిటల్ మ్యాపింగ్‌కు సర్వే

అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారని అందులో భాగంగా డిజిటల్ మ్యాపింగ్ కొరకు చైర్మన్ ఆదేశించడంతో దర్గా ప్రాంతాన్ని గురువారం మండల సర్వేయర్లతో సర్వే పనులను ప్రారంభించినట్లు దర్గా ఈవో షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ దర్గాకు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారన్నారు. సర్వే అనంతరం పూర్తి హద్దుల నివేదికను చైర్మన్‌కు అందజేయనున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్



అజీద్, అసిస్టెంట్ సర్వేయర్ ముజీర్, దర్గా సిబ్బంది సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంధపు నలుగు కార్యక్రమంలో వెంకట రామారావు



కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ : కలిగిరి మండలంలోని పెద్దపాడు గ్రామంలో, చావా మాల్యాద్రి పుష్పలత దంపతుల కుమార్తె వెంకట వినీత గంధపు నలుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు హాజరయ్యారు. నూతన వధువును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కాసేపు సరదాగా గడిపారు. నూతన వధువును మంగళాక్షలతో ఆశీర్వదించే నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూత




జలదంకి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకపక్క సంక్షేమం, అభివృద్ధి చూసుకుంటూ పేద ప్రజలకు ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో, జలదంకి మండల టిడిపి యువ నేత గంటా అశోక్ ఆధ్వర్యంలో జలదంకి పంచాయతీకి చెందిన గోసు రమేష్, పోలిశెట్టి బాలాజీ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందించారు. ఈ సందర్భంగా యువనేత గంటా అశోక్ మాట్లాడుతూ.. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలకు ఆపన్న హస్తం అందించటంలో కాకర్ల సురేష్ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు.

## కెనరా విద్య జ్యోతి ఉపకార వేతనాలు పంపిణీ



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏ.ఎస్ పేట మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా జ్యోతి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ పేట కెనరాబ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఈ పంపిణీ జరిగింది. మేనేజర్ వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ.. కెనరా బ్యాంక్ పేద ఎస్సీ ఎస్టీ విద్యార్థుల చదువుకు ఉచితంగా కెనరా జ్యోతి, పథకం ద్వారా విద్యార్థులకు ఏటా అందజేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఏఎస్ పేట జెడ్పి పాఠశాలలో ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, తరగతులు చదువుతున్న ఎస్టీ, ఎస్సీ 6మంది బాలికలకు అందజేశామన్నారు. ఐదు, ఆరు, ఏడు, తరగతులు వారికి ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున ముగ్గురికి 8, 9, 10, తరగతి చదువుతున్న ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.5వేలు పంపిణీ చేసినట్లు మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రత్నకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రుక్మిణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రైతులను రాజులను చేయడమే నా లక్ష్యం : సొసైటీ చైర్మన్ రాజశేఖర్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని 14 పంచాయతీలలోని ప్రతి రైతును రాజుగా చేయడమే తన ముందున్న ప్రధానా లక్ష్యం అని మారం రెడ్డి పల్లి సొసైటీ చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్ తెలిపారు. గురువారం నాడు సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సోమనబోయిన రాజశేఖర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి కోసం తాను శక్తివంచను లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ప్రధానంగా సకాలంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తానని ,ప్రతి అర్హత కలిగిన రైతుకు సహకార రుణాలు అందేలా చేస్తానని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి పెద్దల సూచనలతో ముందుకు పోతానని తెలిపారు. పురుగు మందులు, ఎరువులు 24 గంటలు అందుబాటు లో ఉండేలా జిల్లా సహకార బ్యాంక్ అధికారుల దృష్టికి తీసుకొని పోతారని తెలిపారు. సహకార బ్యాంక్ అను సంధానంగా పనిచేస్తున్న పెట్రోల్ బంకు సేవలను సైతం మరింత మెరుగుపడేలా చేస్తానని తెలిపారు. రైతులకు అవసరాలను రైతు ముఖాముఖి ద్వారా ప్రతి గ్రామంలో పర్యటించి రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, రుణాలు, రైతు బంధు, కార్యక్రమా లను ముఖ్యంగా రైతులకు వివరిస్తారని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతే రాజు అన్న విధానంతో ముందుకు పోతానని తెలిపారు. శాసనసభ్యులు కాకర్ల సురేష్ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించారని, అహర్నిశలు రైతులను కష్టసు ఖాల్లో పాలుపంచుకుంటూ ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకంగా చేస్తానని తెలిపారు. మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, చింతల శీను, మొత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు, 14 పంచాయతీల సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులతో ఎప్పటికప్పుడు చర్చించి ముందుకు పోతానని తెలిపారు. కూటమి ధర్మాన్ని కట్టుబడి అందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తానని తెలిపారు. ఈరోజు తానా పదవి బాధ్యతలు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎప్పుడు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని రైతులు ఎప్పుడైనా కలవ వచ్చునని తెలిపారు.

# మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి : ప్రిన్సిపల్



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పాఠశాలలో వసతులు మెరుగుపరచాలని ప్రిన్సిపల్ సమీరా రెడ్డి ఎంపిడిఓ ఎం.ప్రసాద్ రావును కోరారు. గురువారం మోడల్ స్కూల్‌లో పర్యటించిన ఎంపీడీవో ప్రసాద్ రావుకు పాఠశాలలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఆదర్శ పాఠశాలలో మంచినీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య, కిటికీలు, తలుపులు, క్రీడా మైదానం ,విద్యుత్ సమస్య, హాస్టల్లో మౌలిక వసతులు సరిగా లేవని, ప్రత్యేక నిధులతో ఆదర్శ పాఠశాల అభివృద్ధికి ఎంపీడీవో సహకరించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్‌రావు ఆదర్శ పాఠశాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని సమస్యలన్నీ ప్రిన్సిపల్ సమీరారెడ్డి ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. ఉన్నతాధికారులకు విషయాలను తెలియచేసి వెంటనే సంబంధిత ఏఈ ద్వారా ప్రతి పనికి ఎస్టిమేషన్ వేయిస్తానని తెలిపారు. త్వరలోనే ఆదర్శ పాఠశాలకు మెరుగైన వసతులు వచ్చే విధంగా తనవంతు తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్‌బాబు మాట్లాడుతూ.. మండలంలో ఆదర్శ పాఠశాల పెద్ద పాఠశాల అని, ఈ పాఠశాలలో మెరుగైన వసతులు, అన్ని రకాల ల్యాబ్ పరికరాలు, అన్ని అందేలా కృషి చేస్తానని, ముఖ్యంగా బాలికల వసతి గృహం ఉండడంతో మారుమూల ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తూ ఉంటారని ,వీరికి అన్ని రకాల వసతులు అందేలా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని పోతానని తెలిపారు.బాలికల వసతి గృహం ఇరువైపులా విద్యుత్ లైట్లు వెంటనే అందుబాటులో తెచ్చేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు పసుపులేటి విక్కీ, రఘు రామ్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అభివృద్ధికి కృషి : సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు సొసైటీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులు గుర్రం గోపి అన్నారు. బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయం లో నూతన ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది. సొసైటీ అధ్యక్షులుగా గుర్రం గోపి, డైరెక్టర్ గా మనం కొండలరావు, మేడిది వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు విత్తనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం అందజేస్తే వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి చేసినసేవలను గుర్తించి ప్రభుత్వం చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. చైర్మన్, డైరెక్టర్ పదవులు రావడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు , మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు నాగేంద్ర, మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావులు నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, డైరెక్టర్లు మానవ కొండలరావు, మేడిద వెంకటేశ్వర్లు లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిబో యిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య జనసేన పార్టీ మండల అధ్యక్షులు రసూల్, పొద మాధవరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేద్దాం

- గుండెల్లో దేశభక్తి జ్వాలను రగిలిద్దాం
- బీజేపీ మాజీ జిల్లా కార్యదర్శి, చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తరంగా కార్యక్రమంలో భాగంగా, చిలకా ప్రవీణ్ కుమార్ తన నివాసం పై గర్వంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం దేశాన్ని ఐక్యత అనే బంగారు దారంతో కట్టిపడేస్తోంది. ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం ఎగురవేయడం కేవలం ఒక ఆచారం కాదు, ఇది దేశభక్తి జ్వాలను ప్రతి హృదయంలో నింపే గొప్ప ప్రజా ఉద్యమం. మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగం వల్లే మనం ఈ స్వేచ్ఛను పొందాం. ఇప్పుడు మన 140 కోట్ల భారతీయులు, అభివృద్ధి చెందిన, శ్రేష్ఠమైన దేశంగా భారతాన్ని తీర్చిదిద్దే బాధ్యత మనపై ఉంది" అని తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా కోట్లాది ఇండ్లపై మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ఇది కేవలం జెండా ఎగురవేయడమే కాదు, మాతృదేశం పట్ల మన భక్తిని, గౌరవాన్ని సగర్వంగా చాటే అవకాశం. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. www.harghartiranga.comలో నమోదు చేసుకుని, జెండాతో సెల్ఫీ తీసి పెట్టడం ద్వారా మనం సర్టిఫికెట్ కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని వివరించారు. మన ఇంటి మీద గర్వంగా రెపరెపలాడే జాతీయ పతాకం, మన గుండెల్లో దేశప్రేమ ఎప్పటికీ ఎగురుతూ ఉండాలని కోరుకుంటున్నాను. హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటి మీద జెండా, ప్రతి హృదయంలో దేశభక్తిఅన్నారు.

# స్కూల్ వాహనాలను నిబంధనలమేరకు నడపాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పాఠశాలల వాహనాలను తుచతప్పకుండా నియమావళి మేరకు నడపాలని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ పి.రాములు పేర్కొన్నారు. గురువారం ఆయన జిల్లా డిటిసి ఆదేశాల మేరకు పాఠశాలల, కళాశాలల వాహనాలను పరిశీలించడం, డ్రైవర్లకు అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన విద్యాసంస్థల వ్యాన్‌లు, బస్సులను నిశితంగా పరిశీలించారు. రికార్డులు పరిశీలించారు. వాహనా డ్రైవర్ల విధులను పరిశీలించారు. విద్యార్థుల నడిగి వాహనాల రవాణా, డ్రైవర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ వాహనాలను కండిషన్‌లో ఉంచాలని, అర్హులైన వారినిమాత్రమే డ్రైవర్లుగా నియమించుకోవాలని, రవాణా చట్టాలను సక్రమంగా పాటించాలని, ట్రాఫిక్‌నియమావళిని అనుసరించాలని, డ్రైవర్లు మద్యం సేవించి కానీ, సెల్‌ఫోన్లు మాట్లాడుతూ.. కానీ వాహనాలను నడపరాదని, ప్రశాంతతతో వాహనాలను నడిపి సురక్షితంగా విద్యార్థులను గమ్యం చేర్చాలని ఎంవిఐ సూచించారు. ఫిట్‌నెస్‌లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు ఆగినతరువాత జాగ్రత్తగా ఎక్కాలని, దిగాలని చెబుతూ తగిన అవగాహన కల్పించడంతోపాటు వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడే డ్రైవర్లపై చర్యలు అత్యంత కఠినతరంగా ఉంటాయని హెచ్చరించారు.

# అండర్ బ్రిడ్జ్ మరమ్మత్తుతో వాహనాలు మళ్లింపు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ వద్ద మరమ్మత్తుల పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహన రాకపోకలను మళ్లించారు. గాంధీ బొమ్మ వైపు నుండి వచ్చు వాహనాలను వీఆర్సీ సెంటర్, ఏసీ మార్కెట్, ఆర్టీసీ, కెవిఆర్ మీదుగా దారి మళ్ళించారు, అదేవిధంగా ఆత్మకూరు బస్టాండ్, ముత్తుకూరు వైపు నుండి రామలింగాపురం మీదుగా వీఆర్సీ సెంటర్కు వచ్చు వాహనాలను మినీ బైపాస్ రోడ్డు మీదుగా దారి మళ్ళించారు. అన్నమయ్య సర్కిల్, బి జి ఆర్ బొమ్మ వైపు నుండి రామలింగాపురం మీదుగా వీఆర్సీ సెంటర్కు వచ్చు వాహనాలను ఆత్మను బస్టాండ్ మీదుగా ట్రాఫిక్ మళ్లించడం అయినదని ట్రాఫిక్ పోలీసు వారు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నగర ప్రజలు గమనించవలసిందిగా వారు తెలియజేశారు.

# నేటి నుండి మహిళలకు ఉచితబస్సు సదుపాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే అవకాశం కొద్దిగంటల్లో లభించనుంది. ఈనెల 15వ తేదీ శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఆత్మకూరులో కూడా శుక్రవారం సాయంత్రం మహిళలకు ఉచితబస్‌సౌకర్యం ప్రారంభించనున్నారు. ఈమేరకు స్తానిక ఆర్టీసీ డిపోమేనేజర్ ఎం. శివకేష్‌యాదవ్, అసిస్టెంట్ మేనేజర్ రాజ్‌కుమార్‌లు ఏర్పాట్లు గావించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలమేరకు మహిళలకు ఉచితగ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలికవ్యాధిగ్రస్థులకు పెన్షన్‌ను పెంచి ఇళ్ళవద్దనే ప్రతినెలా 1వతేదీనాడే ఠంచన్‌గా అందజేస్తున్నారు. చదువుకునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో తల్లికివందనం నగదును జమచేశారు. రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులు తొలివిడత మొత్తం 7వేలరూపాయలను జమచేశారు. మెగా డిఎస్‌సి నిర్వహించారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, రోడ్లు, తదితర అభివృద్ధి పనులు సాగిస్తూనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఈ హామీల్లో ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితప్రయాణసౌకర్యాన్ని శుక్రవారం ప్రారంభించి కొనసాగించనున్నారు. ఐదురకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించే అవకాశం నేటినుండి కలుగనుంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుండడంతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండగా ప్రధానంగా మహిళలు అటు తల్లికివందనం, గ్యాస్‌సిలిండర్లుతోపాటు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం నేటినుండి లభించనుండడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా ఉన్నాయి. నేటినుండి మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణాలు చేయవచ్చు. పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వారు ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇతర రాష్ట్రాలకు వెళ్ళే బస్సుల్లో మాత్రం ఉచితప్రయాణానికి అనుమతి లేదని అధికారులు పేర్కొన్నారు. పలు రాష్ట్రాల్లో మహిళలకు ఉచితబస్‌ప్రయాణ సౌకర్యం ఉండగా ప్రప్రథమంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్‌సిక్స్ అంటూ హామీలివ్వగా నేటినుండి అమలు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణంనుండే పెన్షన్లను పెంచి అందజేస్తుండగా కొంతకాలానికి ఉచితవంటగ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. మిగతా పథకాలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తుండగా గత నెలలో బిడ్డలు ఎందరు చదువుకుంటున్నా అందరికీ వారి తల్లుల ఖాతాలో తల్లికివందనం నగదును సమచేయడంతో సంబరపడ్డారు. ఇటీవల అన్నదాతసుఖీభవ పథకంద్వారా రైతుల ఖాతాల్లో కూడా నగదు జమచేయడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది. ఇక ఎపుడా అని ఎదురు చూస్తున్న మహిళల ఉచితబస్‌ప్రయాణ సౌకర్యం కూడా నేడు కలుగనుండడంతో అందరూ తెగసంబరపడుతున్నారు. రాష్ట్రం నలుమూలలకు పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణాలు చేసే అవకాశం లభించిందని, ఎంతగానో ఆర్థిక వెసులుబాటు లభించనుందని మహిళలు ఆనందోత్సాహాల్లో ఉండగా పురుషులు కూడా తమకు ఆర్థికవెసులుబాటు లభిస్తుందని సంతోషపడుతున్నారు. ఆత్మకూరులో ఉచితబస్ ప్రయాణసౌకర్యాన్ని ప్రారంభించేందుకు డిఎం సన్నాహాల్లో ఉన్నారు. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం అధికారికంగా తిరుపతిలో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతీయపతాకాన్ని ఎగురవేయాల్సి ఉన్నందున స్థానిక ప్రజాప్రతినిధులచేత ప్రారంభించనున్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత కరెంటు ఇపించండి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఛత్రపతి శివాజి విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెల్లూరు నగరంలో జరిగే వినాయక చవితి వేడుకలకు వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని విక్రమ సింహ పూరి గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు పీ.సురేంద్రరెడ్డి పిట్టి సత్య నాగేశ్వరావు యాదవ్, బిఎస్. రంగరాజన్‌లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ద్రుష్టికి తీసుకెళ్లి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లాతనానికి తెలిపారు. వినాయక స్వామి గుడిలో ప్రత్యేక పూజలు.. శివాజి సెంటర్‌లోని వరసిద్ధి వినాయక స్వామి గుడి ప్రత్యేక పూజలో పాలొగొన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వేదంపండితులు పూజలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఎస్.వంశీధర్‌రెడ్డి, వాకాటి నారాయణ రెడ్డి కందికట్ల రాజేశ్వరి, సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి,రంగ రాజన్ సురేంద్ర రెడ్డి మండ్ల ఈశ్వరయ్య. హర్షవర్ధన్, గంటా విజయశ్రీ, కరణం సుభాషిణి, నాగ లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు. **యువతకు శివాజి ఆదర్శం :** దేశం కోసం పనిచేసే విద్యార్థులు ఏబీవీపీలో ఉంటారని యువతకు ఛత్రపతి శివాజి ఆదర్శం మని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శివాజి విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత విద్యార్థి దశనుంచి దేశ భక్తి అలవారు చుకోవాలని శివాజి పాలనలో దేశంలోని అందరు సుఖంగా జీవించారని ఆయనను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.

# తహసిల్దార్ కార్యాలయభవన నిర్మాణం పూర్తయ్యేదెన్నటికో..





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో అనేక భవనాలు నిర్మాణంలో అర్ధాంతరంగా నిలిచిపోవడం, వాటిని గురించి పట్టించుకొనకపోతుండడం పరిపాటిగా ఉండగా అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల రెవిన్యూకార్యాలయ భవనం దశాబ్ధం దాటినా నిర్మాణం పూర్తికాకుండా దర్శనమిస్తుండడం గమనార్హం. ఒకటికాదు, రెండు కాదు ఏకంగా 13సంవత్సరాల క్రితం శంఖుస్థాపన గావించబడి పనులు ప్రారంభమై శ్లాబ్‌లెవల్‌కు చేరగా ఈనాటికీ పూర్తికాకుండా అదేపరిస్థితి కొనసాగుతోంది. ప్రస్థుతం తహశిల్దారు కార్యాలయం కొనసాగుతున్న బ్రిటిష్‌కాలంనాటి భవనం శిధిలావస్థకు చేరుకోగా వర్షాలకు ఉరుస్తుండడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతుండడంతోపాటు రికార్డులు తడిచిపోతాయనే ఆందోళనతో కొనసాగుతున్నారు. భవన పైకప్పుకు తార్పాలిన్ పట్టలు కప్పుకొని కాలం వెళ్ళబుచ్చుతున్నారు. 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులు ఆత్మకూరు శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తూ దాదాపు 2500కోట్ల రూపాయల నిధులు సాధించి అనేక రోడ్లు, భవనాలు, సంస్థలు, వంతెనలు తదితరాలను సాధించారు. అందులోభాగంగా ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ ఆవరణలో తహశిల్దారు కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్‌ట్రెజరీ భవనాల నిర్మాణాలకు 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించి అప్పటి రెవిన్యూమంత్రి ఎన్.రఘువీరారెడ్డిని రప్పించి శంఖుస్థాపనలు గావించారు. కాగా ట్రెజరీ కార్యాలయం తమ శాఖనిధులు సాధించుకొని భవనం నిర్మించుకొని శిధిలమైన భవనం నుండి నూతన భవనంలోకి మారారు. రెవిన్యూ డివిజన్ కార్యాలయ భవనం నిర్మాణం నిలిచిపోయిఉండగా ఏడాదిన్నర క్రితం అప్పటి కలెక్టర్ చొరవతీసుకొని పనులు పూర్తిచేయించి ప్రారంభోత్సవం గావించి ఆర్డీవో కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించారు. ఇక తహశిల్దారు కార్యాలయ భవనం మాత్రం అలాగే శ్లాబ్‌లెవల్‌లో దర్శనమిస్తోంది. అయితే ఈ ఈదపా మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతుండడం జరగ్గా ఆయన ఈ భవనాన్ని పరిశీలించి తాను ఆనాడు మంజూరుచేయించి ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని పేర్కొంటూ పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ ఇంకా సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడం లేదు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది తీవ్రంగా ఇబ్బందిపడుతూ ఆందోళన చెందుతున్న పరిస్థితిని గమనించి ఇప్పటికైనా ఈ భవనం నిర్మాణం పూర్తిచేయాలని, రామనారాయణరెడ్డి ఎంతో శ్రద్ధతో నిధులు సాధించిన భవనాన్ని పూర్తిచేసి ఆయన సంకల్పానికి సార్ధకత చేకూర్చాలని సర్వత్రా కోరుతున్నారు.

కంచి ఔదార్యం..

## ప్రయాణీకులసమస్యకు తాత్కాలిక పరిష్కారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట చలివేంద్రను, ప్రయాణీకులు వేచి ఉండేందుకు బెంచీలను స్థానిక నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి ఔదార్యంతో తమ స్వంత నిధులు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఆత్మకూరు–నెల్లూరుపాళెం మార్గమధ్యంలో ఉన్న హాస్పిటల్ ఎదుట బస్సులకోసం ప్రయాణీకులు, సిబ్బంది షెల్టర్ లేక ఎండలో, వానలో ఇబ్బందిపడుతుండేవారు. ఇక్కడ ప్రయాణీకులు ఎర్రటి ఎండలో నిరీక్షిస్తున్న పరిస్థితిని తరచూ మేజర్‌న్యూస్ అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళుతున్నా ఎవరూ స్పందించలేదు. ఎండలు తీవ్రంగా ఉన్నందున హాస్పిటల్ ఎదుట నిత్యం వచ్చే రోగులు, వారి సహాయకులు, సిబ్బంది సౌకర్యార్థం కంచి పరమేశ్వరరెడ్డి ఒక చలివేంద్రను ఏర్పాటు చేశారు. దాంతోపాటు ప్రయాణీకులు షెల్టర్ లేక పడుతున్న ఇబ్బందులు, ఒక బస్‌షెల్టర్ నిర్మించాలన్న అభ్యర్ధనను గమనించిన పరమేశ్వరరెడ్డి అక్కడ ప్రయాణీకుల కోసం 7సిమెంటు బెంచీలను ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల షెల్టర్ సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. చలివేంద్రను వేసవి పూర్తయ్యేంత వరకు కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం అక్కడ షెల్టర్ ఏర్పాటు గురించి కూడా యోచించాలని సర్వత్రా పరమేశ్వరరెడ్డిని కోరుతున్నారు.

దర్గా, శ్మశానవాటికలో..

## మౌళికవసతులు కల్పించాలి : ఆవాజ్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ సుల్తాన్‌షాహిద్ దర్గా, శ్మశానవాటికలో కనీస మౌళికవసతులు కల్పించాలని ఆవాజ్‌కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మౌళికవసతులు, ఇతరత్రా సమస్యల పరిష్కరించాలంటూ ఇటీవల ధర్నా నిర్వహించగా ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నినాదాలుచేస్తూ సంతకాలసేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత సంవత్సరం జూలైలో మూడురోజుల పాటు జెసిబితో పెకలించిన కంపచెట్లను ఇప్పటికీ తొలగించలేదన్నారు. వెంటనే ఆ చెట్లను తొలగించాలని, శ్మశానవాటికలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్‌సౌకర్యం కల్పించాలని, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను తొలగించి నూతనంగా నిర్మించాలని, దర్గాపరిసరాలను శుభ్రపరచాలని, గత 12సంవత్సరాలుగా వక్ఫ్‌బోర్డు రూములుద్వారా వస్తున్న ఆదాయ వివరాలు తెలపాలని, దర్గాలో ముజావర్, స్వీపర్ల జీతాలు పెంచాలని, స్వీపర్లకు 8గంటలపనివిధానం అమలుచేయాలని ఆవాజ్‌కమిటీ మండల కార్యదర్శి పి.యస్దాని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని యస్ధాని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆవాజ్‌కమిటీ సభ్యులు దర్గా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షహోదా కూడా లేని జగన్ కుసంస్కారుడు

- ఫ్రస్టేషన్ ముదిరి పిచ్చిస్థాయికి చేరిన జగన్
- అసెంబ్లీకిరాని జగన్, ఆయన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి
- నిప్పులు చెరిగిన మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు కనీస ప్రతిపక్షహోదా కూడా ఇవ్వని జగన్ కుసంస్కారుడని, ఫ్రస్టేషన్ ముదిరి పిచ్చిగా మారిందని, మానసికవైద్యువద్ద చికిత్స చేయించుకోవడం మంచిదని, అసెంబ్లీకి రాని జగన్, ఆయన ఎమ్మెల్యేలు రాజీనామా చేయడం మంచిదని, కడపజిల్లా పులివెందుల, ఒంటిమిట్టల్లో జెడ్పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు జగన్‌కు చెంపపెట్టు అని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాజీ సిఎం జగన్‌పై నిప్పులు చెరిగారు. ఆయన గురువారం తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అఖండవిజయం సాధించిన నేపత్యంలో రామనారాయణరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో పులివెందుల, ఒంటిమిట్ట స్తానికసంస్థల ఎన్నికల ఫలితాలు చూస్తే ప్రజలు జగన్‌కు ఎలా అడ్డుకట్ట వేశారో అర్ధమవుతుందన్నారు. సార్వత్రికెన్నికల్లో ప్రతిపక్ష హోదాలేని నాయకుడు జగన్ అని, భారద రాజ్యాంగం విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో కూటిమికి వచ్చిన ఫలితాలు వెల్లడి చేశాయని ఆయన పేర్కొన్నారు. జగన్ ఇష్టారాజ్యంగా మాట్లాడడం చూస్తుంటే ఆయన మానసికస్థితిపై బాధకలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. పట్టుమని 11సీట్లు లభించినా జగన్‌లో, ఆయన టీమ్‌లో మార్పులేదని, వాక్ స్వాతంత్ర్యం ఉందని ఎలాబడితే అలా మాట్లాడితే సహించేదిలేదని ఆనం హెచ్చరించారు. జగన్ ముఖ్యమంత్రిపై వాడిన పదజాలం సభ్యసమాజం సహించబోదన్నారు. రాజకీయాల్లో పదవి, వయసు, గెలుపు, ఓటమితో పోల్చడం అనేది రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. ప్రజలు సుపరిపాలనకోరినన్ని రోజులు పరిపాలనాదక్షత కలిగిన నాయకులు సేవచేస్తూనే ఉంటారని ఆనం పేర్కొన్నారు. ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజాస్వామ్యవిలువలు కాపాడుకునే ఎన్నికలు జరిగాయని, గతంలో తమరు ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు రానివ్వకుండా ఎన్నికలు జరిపిన తీరు సిగ్గుచేటని మంత్రి దుయ్యబట్టారు. గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణమని, ఫ్రస్టేషన్‌లో నిరాశలో మునిగిపోయి ఏదేదో మాట్లాడడం సరికాదన్నారు. కృష్ణ, రామ అని పేర్లు పలకడం కూడా ఇష్టపడిని కుటుంబం జగన్‌దన్నారు. పులివెందులలో ఒక మహిళ నీకు, నీపార్టీకి డిపాజిట్ గల్లంతయ్యేలా చేసిందన్నారు. గతంలో నామినేషన్లుకూడా వేయనియ్యకుండా ఎలా ఎన్నికలు జరిగాయో గుర్తుతెచ్చుకో అని ఆయన జగన్‌కు సూచించారు. ఈ ఎన్నికల్లో 11మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారంటే ప్రజాస్వామ్యానికి తమ ప్రభుత్వం ఎంతవిలువ ఇస్తుందో గమనించాలన్నారు. మాట,మర్యాదలో తేడా వస్తే జగన్ అయినా అవినాష్ అయినా ఒకటేనని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలు ఎలాచేయాలో తమకు బాగా తెలుసునని ఆనం పేర్కొన్నారు. సుపరిపాలనలో ఏడాది కార్యక్రమం ద్వారా 1.20లక్షలమంది ఇళ్ళకు వెళ్ళి తమ పాలన గురించి, పార్టీలు, మతాలు, కులాల కతీతంగా నీపార్టీకి ఓటువేసినవారికికూడా తాము సంక్షేమఫలాలు అందించామని, గతంలో నీకు ఓట్లు వేసినవారుకూడా తమకే మద్ధతిచ్చారని, ప్రతిపక్షహోదాకూడా లేని నువ్వా తమ ముఖ్యమంత్రిని మాట్లాడేది అని ఆయన ప్రశ్నించారు. జగన్‌కు చిన్నమెదడు చితికిందా అనే అనుమానం వస్తుందన్నారు. ఇవిఎంలపై కూడా పిచ్చిగా మాట్లాడడం నీకే చెల్లిందన్నారు. నువ్వు, నీసహచరులు ఎలాగో అసెంబ్లీకి రానందున రాజీనామాలు చేస్తే తాము గెలిచి అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సోదరి షర్మిలను అడ్డంపెట్టుకొని రాజకీయంగా ఎదిగి ఆమెను ప్రక్కకునెట్టిన ఘనుడవు, తల్లికి, చెల్లికి మర్యాద ఇవ్వనుచేతగానివాడివంటూ రామనారాయణరెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. నీచమైనభాష వినియోగిస్తూ సంస్కారహీనుడుగా జగన్ మారాడని, నాలుగుదపాలు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును ఏకవచనంతో మాట్లాడడం చూస్తే ఆయనకు వివేకం ఉందనా అని ప్రశ్నించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఈభాషను వాడలేదన్నారు. కడపగడ్డ తన అడ్డా అనుకునే జగన్ అక్కడ 11మంది నామినేషన్లు వేయడాన్ని జీర్ణించుకోలేకున్నాడన్నారు. అర్ధంలేని ఆరోపణలు, పసలేని వాదనలు, పాయింట్‌లేని లాజిక్కులుతో గందరగోళంలో మాటలు వింటుంటే మతిస్థిమితం లేదనిపిస్తోందన్నారు. పులివెందుల,ఒంటిమిట్టల్లో గెలిచిన అభ్యర్థులకు రామనారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్యను కడపజిల్లా ప్రజలు కళ్ళారా చూశారని, ఆయన కుమార్తె పడే వేదనచూసి నేటి ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈసమావేశంలో తెలుగుదేశం నియోజకవర్గ నాయకుడు తాళ్ళూరు గిరినాయుడు, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్దేశించిన పరిధి మేరకే వ్యాపారాలు జరుపుకోవాలని..

# రోడ్లు ఆక్రమిస్తే సహించేది లేదు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న కట్టడాలను అన్ని డివిజన్లలో గుర్తించి, సంబంధిత నోటీసులను జారీ చేసి వాటిని తొలగించాలని కమిషనర్ వై.ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ స్థానిక మద్రాసు బస్టాండ్ కూడలి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఆచారి వీధి పరిసర ప్రాంతాలలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆచారి వీధి రోడ్డును ఆక్రమిస్తూ ఇరుపక్కల ఉన్న ఆక్రమణలను, వ్యాపారాలను కమిషనర్ గమనించి, సంబంధిత వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నోటీసులు జారీ చేసి వెంటనే ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన రోడ్డు మార్జిన్ ప్రతి ఒక్కరు గుర్తించేలా మార్కింగ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక అయ్యప్పగుడి కల్లూరుపల్లి రోడ్డులో జరుగుతున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. అనంతరం రామలింగాపురం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఎమ్.ఎస్ ఫ్రూట్ షాపు రోడ్డు మార్జిన్ పరిధిని దాటి విక్రయాలు జరుగుతుండటం కమిషనర్ గమనించి, షాపు నిర్వాహకులకు పదివేల రూపాయల జరిమానా విధించారు. నిర్దేశించిన పరిధి మేరకే వ్యాపారాలు జరుపుకోవాలని, రోడ్డు ఆక్రమణలను సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, సర్వేయర్,ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

### నెల్లూరు గ్రామ దేవత సన్నిధిలో..

# ఉచిత కంటి వైద్య శిబిరం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆగస్టు 15వ తేదీ శుక్రవారము ఉదయం 9 గంటలకు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.గిరి కృష్ణ తెలిపారు. కావున భక్తమహాశయులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసినధిగా ఆయన కోరారు. అలాగే అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారికి ఉదయం 6–30 గంటలకు మూలవర్లకు అభిషేక కార్యక్రమం జరుగుతుంది అని అనంతరం ఉదయం 8 గంటలకు స్వాతంత్ర్య దినోస్తవ సందర్భంగా జెండా వందన కార్యక్రమం జరుగును అని తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీ గణపతి–శ్రీ రుద్ర –శ్రీ మహాలక్ష్మి హెూమ కార్యక్రమం జరుగును అని అనంతరము ఉత్సవమూర్తులకు తిరుమంజన కార్యక్రమం (అభిషేకం), సాయంత్రం 6.30 గంటలకు విశేష పుష్పయాగం జరుగునని తెలిపారు. భగవత్ భక్తులందరూ పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ తెలిపారు.

# అమరావతిలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో పాల్గొని పాఠశాల ఆవరణంను సాంస్కృతిక వాతావరణంతో నింపారు. చిన్నారుల మకరంద క్రీడలు, కృష్ణలీల నృత్యాలు, గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కె.సురేష్ విద్యార్థులకు శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధనల గురించి వివరించారు. సత్యం, ధర్మం పట్ల శ్రీకృష్ణునికి ఉన్న అచెంచల నిబద్ధత గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో సంస్కృతీ, సాంప్రదాయాలు, విలువలు, భక్తి, స్నేహం, సత్య నిష్ఠలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.